www.aksharadarbar.com
శుక్రవారం 23, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :170 | పేజీలు : 05 | వెల : 05

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- రంగాపురంలో సీసీ కెమెరాలు ప్రారంభం

03

ఎంజీఎం జంక్షన్‌లో తుపాకీ..

03

- పోలీసులకు అప్పగించిన ఆటోడ్రైవర్
- సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ గన్‌గా గుర్తింపు

వేం నరేందర్‌రెడ్డి అనుచరులమంటూ మోసాలు

నిందితుడు ఏనుగు సురేందర్‌రెడ్డి అరెస్ట్

05

తేల్చేద్దాం..

పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై ఏకాభిప్రాయం !

- త్వరలోనే తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త సారధి..
- నేడో రేపో హైకమాండ్ నుంచి కీలక ప్రకటన !
- ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతల భేటీ
- హాజరైన సోనియా, రాహుల్, ఖర్గే..
- రాష్ట్రంనుంచి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి
- కేబినెట్ విస్తరణతోపాటు నామినేటెడ్ పోస్టుల అంశంపైనా చర్చ
- వరంగల్ సభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించిన ముఖ్యమంత్రి

తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త సారధి ఖరారు కానున్నారు. నేడో రేపో హైకమాండ్ నుంచి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి భేటీ అయ్యారు. ఈసమావేశంలో రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త సారధి ఎవరు అనే అంశంపై నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. ఏ క్షణమైనా కొత్త పీసీసీ అధ్యక్షుడిపై ప్రకటన వెలువడే చాన్స్ ఉందని ఢిల్లీవర్గాలు తెలిపాయి. కేబినెట్ విస్తరణతోపాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. అదేవిధంగా త్వరలోనే వరంగల్‌లో భారీ ఎత్తున నిర్వహించనున్న సభకు అగ్రనేత రాహుల్‌గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించినట్లు తెలిసింది. - అక్షరదర్బార్, ఢిల్లీ

04

పోటా పోటీగా అక్రమ రిజిస్ట్రేషన్లు!

02

- ఒకేరోజు పదుల సంఖ్యలో నాన్ లే ఔట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్
- ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో ఒక రోజు నలభై
- వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మరో రోజు ముప్పై
- ఇలా 257 సర్క్యులర్ కు వ్యతిరేకంగా నాన్ లేఔట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ దందా
- చర్చనీయాంశమైన బొల్లికుంట, గొర్రెకుంట అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారం
- సబ్ రిజిస్ట్రార్ ల అక్రమాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు

సబ్ రిజిస్ట్రార్ లు కొందరు అక్రమ రిజిస్ట్రేషన్లలో పడ్డారు 257 సర్క్యులర్ ను పక్కనపెట్టి అక్రమార్జన కోసం దర్జాగా నాన్ లేఅవుట్ ప్లాట్లను ఇల్లీగల్ గా రిజిస్ట్రేషన్ చేశారు. ఒక్కో రోజు బరితెగించి పదుల సంఖ్యలో నాన్ లేఔట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారు. సబ్ రిజిస్ట్రార్ ల లేఔట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ల బాగోతం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 257 సర్క్యులర్ కు వ్యతిరేకంగా నాన్ లేఔట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు జరగ్గా బయటపడిన విషయం తెలిసిందే. తాజాగా ఖిలావరంగల్, వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొద్ది నెలల క్రితం జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల బాగోతం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఒకే రోజు ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 40, వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 30 నాన్ లేఔట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వెలుగులోకి రావడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

–అక్షర దర్బార్, నిఘా విభాగం

జూడాల సమ్మె విరమణ

రేపటి నుంచి విధుల్లో చేరనున్న జూడాలు

కోల్ కతాలోని ఓ మెడికల్ కళాశాలలో వైద్యురాలపై జరిగిన అత్యాచారం, హత్యకు కారణమైన నిందితులను శిక్షించాలనే డిమాండ్ తో చేపట్టిన సమ్మెను జూడాలు శుక్రవారం విరమించారు. కేంద్ర రక్షణ చట్టం, జూనియర్ డాక్టర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పది రోజులపాటు నిరసన కార్యక్రమాలు జూడాలు నిర్వహించారు.

-అక్షర దర్బార్, వరంగల్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పోటా పోటీగా అక్రమ రిజిస్ట్రేషన్లు!

- ఒకేరోజు వదుల సంఖ్యలో నాన్ లే ఔట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్
- ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో ఒక రోజు నలభై
- వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మరో రోజు ముప్పై
- ఇలా 257 సర్క్యులర్ కు వ్యతిరేకంగా నాన్ లేఔట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ దందా
- చర్చనీయాంశమైన బొల్లికుంట, గొర్రెకుంట అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారం
- సబ్ రిజిస్ట్రార్ ల అక్రమాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు

అక్షర దర్బార్, నిఘా విభాగం:

సబ్ రిజిస్ట్రార్ లు కొందరు అక్రమ రిజిస్ట్రేషన్లలో పడ్డారు. 257 సర్క్యులర్ ను పక్కనపెట్టి అక్రమార్జన కోసం దర్జాగా నాన్ లేఅవుట్ ప్లాట్లను ఇల్లీగల్ గా రిజి స్ట్రేషన్ చేశారు. ఒక్కో రోజు బరితెగించి పదుల సంఖ్యలో నాన్ లేఔట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారు. సబ్ రిజిస్ట్రార్ ల లేఔట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ల బాగోతం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో 257 సర్క్యులర్ కు వ్యతిరేకంగా నాన్ లేఔట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు జరగ్గా బయటపడిన విషయం తెలిసిందే. తాజాగా ఖిలావరంగల్, వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొద్ది నెలల క్రితం జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల బాగోతం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఒకే రోజు ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయంలో 40, వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో 30 నాన్ లేఔట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్లు జరి గినట్లు వెలుగులోకి రావడం సర్వత్రా చర్చనీయాంశ మైంది.

- బొల్లికుంట వద్ద నలభై...

ఖిలా వరంగల్ మండలంలోని బొల్లికుంట గ్రామం వద్ద ప్రభుత్వ అనుమతులు లేకుండా పలు వెంచర్లు అక్రమంగా వెలిశాయి. ఇక్కడ రియాల్టర్లు కొందరు అక్రమ వెంచర్లను తీర్చిదిద్దడంలో పోటీపడ్డారు. ఈ క్రమంలో అక్రమంగా రూపుదిద్దుకున్న తమ వెంచర్ల లోని నాన్ లేఅవుట్ ప్లాట్లను సేల్ చేసి కొనుగోలుదారు లకు సబ్ రిజిస్ట్రార్ ల సహాయంతో రిజిస్ట్రేషన్ చేయిస్తు న్నారు. ఇందులో భాగంగా ఇక్కడ రెండు సర్వే నంబర్లలో వెలిసిన ఓ అక్రమ వెంచర్ లోని 40 నాన్ లేఅవుట్ ప్లాట్లను 2023 అక్టోబర్ 16న ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలిసింది. ఒకేరోజు 40 నాన్ లేఅవుట్ ప్లాట్లను సబ్ రిజిస్ట్రార్ 257 సర్క్యులర్ కు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది.

- గొర్రెకుంట వద్ద ముప్పై...

వరంగల్ – నర్సంపేట ప్రధాన రహదారిలో ఉన్న వరంగల్ నగరంలోని విలీన గ్రామమైన గీసుకొండ మండలంలోని గొర్రెకుంట వద్ద కూడా సర్కారు నుంచి అనుమతులను పొందకుండానే రియల్టర్లు పలువురు అక్రమంగా వెంచర్లను ఏర్పాటు చేసి నాన్ లే అవుట్ ప్లాట్లను విక్రయించారు. ముందుగానే అవగాహన కుదు ర్చుకొని సబ్ రిజిస్ట్రార్ల హెల్ప్ తో కొనుగోలుదారులకు నాను లేఅవుట్ ప్లాట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించారు. ఈ క్రమంలో ఒక సర్వే నంబర్ భూమిలో అక్రమంగా వెలిసిన ఓ అక్రమ వెంచర్ లోని 30 నాన్ లే అవుట్ ప్లాట్లను ఒకేరోజు గత మే నెల 22న వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 257 సర్కులర్ కు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సమాచారం. సబ్ రిజిస్ట్రార్ అక్రమంగా ఇలా నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

సమావేశంలో మాట్లాడుతున్న సుంచు సంతోష్

రుణమాఫీపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్

అక్షర దర్బార్,తొర్రూరు: రుణమాఫీపై బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ లతో కలిసి సంతోష్ మాట్లాడుతూ...10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతుల గురించి పట్టించుకోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. ధర్నాలో బిఆర్ఎస్ నాయకులు తప్ప ఒక్క రైతు కూడా పాల్గొనలేద న్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపారని, రైతులకు క్షమాపణ చెప్పాల్సింది బిఆర్ఎస్ నాయకులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి కాదన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్, కందాడి అచ్చిరెడ్డి, మెత్కూరి రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, సమయ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, ముద్దం విక్రం రెడ్డి, దొంగరి శంకర్, అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, జలీల్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించాలి

ఐఎల్పీఏ నాయకుడు సాయిని నరేందర్

అక్షర దర్బార్,భూపాలపల్లి: భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు దాటినా, మండల్ కమిషన్ నివేదిక సమర్పించి 40 ఏండ్లు దాటినా బి.సి లకు న్యాయం జరగడం లేదని, తరతరాలుగా సేవ చేస్తున్న బి.సి లను ఈ దేశ పాలకులు అన్ని రంగాల్లో అణచివేస్తున్నారని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లో భూపా లపల్లి బార్ ప్రధానకార్యదర్శి బల్ల మహేందర్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఆయన సదస్సు వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. బి.సి సమస్యలపై ఈ నెల 25 న హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్, జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియం లో జరుగు ఒబిసి న్యాయవాదుల రాష్ట్ర సదస్సులో న్యాయ వాదులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బి.సి లకు రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా జన గణన లేదని కోర్టులు అడ్డుపడుతున్నారని, బ్రిటిష్ పాలనలో 1931 లో జరిగిన బి.సి జనగణన తర్వాత ఇప్పటివరకు భారతదేశంలో జనగణన చేయకుండా బి.సి వాటాకు ఆధిపత్య వర్గాలతో నిండిన రాజకీయ పార్టీలు అడ్డు పడుతున్నాయని విమర్శించారు. పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట్లాడుతూ బి.సి సమాజాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన బి.సి కుల జనగణన జరిపి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించ డంలో తాత్సర్యం చేస్తుందని అన్నారు.

ఈ నెల 25 న జరుగు సదస్సుకు బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరవుతు న్నారని, గౌరవ అతిథిగా హై కోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద తో పాటు బి.సి కమీషన్ చైర్మన్ వకులా భరణం కృష్ణ మోహన్ హాజరవుతున్నారని తెలిపారు. బి.సి కుల జనగణన – బి.సి ల అభివృద్ధి, సామాజిక న్యాయం – జనాభా దామాషా ప్రకారం న్యాయ వ్యవస్థలో వాటా, మహిళా రిజర్వేషన్లలో బి.సి కోటా, పావులుగా బి.సి లు – అధికారంలో ఆధిపత్య కులాలు అనే నాలుగు అంశాలపై రోజంతా జరిగే సదస్సులో వకులాభరణం కృష్ణ మోహన్, కర్ణాటక కోర్టు సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, పూనే కోర్టు సీనియర్ న్యాయవాది వాసంతి నల్వాడ, ప్రొఫెసర్ సింహాద్రి, మధ్యప్రదేశ్ సీనియర్ న్యాయవాది వినాయక్ ప్రసాద్ షా లు గొప్ప సందేశంతో పాటు విలువైన సమాచారం కూడా అందిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బార్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ మాట్లాడుతూ బి.సి న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, కోశాధికారి సంగెం రవీందర్, ఇ సి మెంబర్లు నీలం ప్రశాంత్ పాల్గొన్నారు.

గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఆత్మకూరులో టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి

2.5లక్షల నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ ఏసిపి ఏ. మధుసూ దన్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేయగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల నగేష్ (27) ఇంటిలో రెండు లక్షల 50 వేల ప్రభుత్వ నిషేధిత గుట్కా అంబర్ ప్యాకెట్లు దొరికాయి. అదే గ్రామానికి చెందిన గంప సాయినాథ్ అనే వ్యాపారికి ఆ గుట్కాలతో సంబంధం ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి తెలిపారు. సాయినాథ్ పరారీలో ఉండగా ఆ నిషేధిత గుట్కా ప్యాకెట్స్ తో పాటు నిందితు లను ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో స్వాధీన పరిచినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ సిఐ ఎల్. పవన్ కుమార్ , టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- వరంగల్ కలెక్టర్ సత్య శారద దేవి
- బానోజీపేట పీహెచ్ సీ, ఆరోగ్య శిబిరం, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ.

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

అక్షర దర్బార్, నర్సంపేట : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనఖీ చేశారు. ఫీవర్ సర్వే మందుల రికార్డులను తనిఖీ చేశారు. మలేరియా డెంగ్యూ , విష జ్వరాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జ్వరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు ఇప్పటికే జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జ్వరాల టెస్ట్ కిట్లను అందించామని, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరగాలని కలెక్టర్ సూచించారు. ఒకవేళ మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలతో సీరియస్ గా ఉంటే ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందితో పాటు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం బానోజీపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి అందిస్తున్న వైద్యం గురించి రోగులకు కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు.హెల్త్ క్యాంప్ లో రోగులకు అందిస్తున్న ఔషధాలను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ

నర్సంపేట లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతోపాటు మెనూను తు.చ. తప్పకుండా పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణ్ చంద్ర, రెసిడెన్షియల్ స్కూల్ ప్రత్యేక అధికారి ఇసాక్ అలీ, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన మార్నేని రవీందర్ రావు

నాబర్డ్ సమావేశంలో మార్నేని

అక్షరదర్బార్, హన్మకొండ: ముంబై నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య ఆధ్వర్యంలో స్వల్పకాలిక సహకార క్రెడిట్ విధానాలపై నిర్వహించిన సమావేశానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. నాబార్డ్ చైర్మన్ షాజీ కెవి ముఖ్య అతిథిగా హాజరుకాగా టెస్కాబ్ డైరెక్టర్లు కొండూరు రవీందర్ రావు, చిట్టి దేవేందర్ రెడ్డి, భోజారెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, టెస్కాబ్ సీజీఎం జ్యోతి, మెదక్ డీసీసీబీ సీఈఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- రంగాపురంలో సీసీ కెమెరాలు ప్రారంభం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో మొగళ్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దాతల సహకారంతో రంగాపురం గ్రామంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రంగాపురం మాదిరిగా అన్ని గ్రామాల్లో ప్రజలు సంఘటితమై స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్, ఇతర నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. ఒక్క సీసీ కెమెరా 50 మంది పోలీసులతో సమానమని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యేను స్థానికులు పలువురు శాలువా కప్పి సన్మానించారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, గణపురం ఎస్సైలు అశోక్, శ్రవణ్ కుమార్, ప్రసాద్, సందీప్, అశోక్ పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు రూ.5.41లక్షల విరాళం

జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజాకు చెక్కు అందజేత

అక్షర దర్బార్, హన్మకొండ: ప్రకృతి విలయంతో తల్లడిల్లిన కేరళలోని వయనాడ్ బాధితుల సహాయార్థం సీపీఐ రాష్ట్ర తెలంగాణ సమితి రూ. 5 లక్షల 41వేల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈమేరకు హనుమకొండలో జరుగుతున్న రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజాకు రాష్ట్ర సమితి తరుపున పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ పిలుపు మేరకు స్పందించి సకాలంలో భారీ విరాళాన్ని అందించిన రాష్ట్ర సమితి నాయకత్వాన్ని రాజా అభినందించారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె. నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, పశ్య పద్మ, బాగం హేమంతరావు, బాలమల్లేష్, ఈటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఎంజీఎం జంక్షన్ లో తుపాకీ కలకలం..

పోలీసులకు అప్పగించిన ఆటోడ్రైవర్

సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ గన్ గా గుర్తింపు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ ఎంజీఎం కూడలిలో ఆటోడ్రైవర్‌కు 9 ఎంఎం కార్బన్ షార్ట్ తుపాకీ దొరికింది. దీంతో అతడు తుపాకీని పోలీసులకు అప్పగించాడు. పోలీసులు విచారణ చేయగా.. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని సీఆర్‌పీఎఫ్ 58 బెటాలియన్‌ను డీసీఎంలో మణిపూర్‌కు తరలిస్తుండగా ఎంజీఎం జంక్షన్‌లో రోడ్డుపై తుపాకీ పడిపోయిందని గుర్తించారు. ఆ తుపాకీ ఓ సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌దిగా నిర్ధారించి అధికారులకు అప్పగించారు. అనంతరం ఆటోడ్రైవర్‌ను పోలీసులు అభినందించారు.

'సబ్ కే సాత్.. సబ్ వికాస్' మారింది

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

అక్షరదర్బార్, హనుమకొండ : "మహిళలకు న్యాయం చేస్తాం.. సబ్ కే సాత్.. సబ్ వికాస్ అని ప్రకటించిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇప్పుడు తమ నినాదాన్ని మార్చుకుని 'మాతో ఎవరుంటే.. మేము వారితో ఉంటాం.. అని కొత్త విధానాన్ని బీజేపీ అమలు చేస్తున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. అందులో భాగంగానే బీజేపీ వ్యతిరేక పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని గవర్నర్లతో పాలిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ ప్రజల చేత ఎన్నుకోబడిన కర్నాటక ముఖ్యమంత్రిని ప్రాసీక్యూట్ చేసేందుకు అనుమతించడం అందుకు నిదర్శనమని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం రాజ్యాంగానికి, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. హన్మకొండలో జరుగుతున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాల సందర్భంగా శుక్రవారం హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, పశ్యపద్మ, కలవేణ శంకర్, ఎం బాలనరసింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ విజయ సారథి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతితో కలిసి డాక్టర్ నారాయణ మాట్లాడారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య సంఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాడాన్ని నారాయణ స్వాగతించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సీపీఐ స్వాగతిస్తున్నదని, అయితే వర్గీకరణకు, క్రీమీలేయర్ సంబంధంలేదని, కోర్టులో విచారణ సందర్భంగా తాము ఈ విషయాన్ని తెలియజేస్తామన్నారు.

రుణమాఫీ పూర్తిగా చేయాలి

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్ సంగెం : రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై రణం చేసేందుకు అన్నదాతకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ మోసాలను ఎండగడుతూ శనివారం ఉదయం 9 గంట లకు సంగెం మండలం కాపులకనపర్తి సొసైటీ ఆవరణలో రైతుల పక్షాన గౌరవ పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొననున్నారు.కావున సంగెం మండలంలోని కాపులకనపర్తి, సంగెం, చింతలపల్లి, ఊకల్ సొసైటీలు మరియు సంగెం యూనియన్ బ్యాంక్ (ఆంధ్రాబ్యాంక్) పరిధిలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

ఆర్వోఆర్‌తో భూ సమస్యలకు చెక్

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ : నూతన ఆర్ఓఆర్–2024 ముసాయిదా చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయిలో నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్)–2024 ముసాయిదా చట్టంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులతోపాటు జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, విశ్రాంత రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. నూతన చట్టానికి సంబంధించి సలహాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించేందుకు చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలతో పాటు ఇంకా ఏవైనా చేర్చాల్సిన అంశాలు, లోపాలు ఉన్నట్లయితే ఈ చర్చా కార్యక్రమంలో తెలియజేయాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఎమ్మెల్యే నాయిని హర్షం..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నూతన చట్టం రూపకల్పనకు సలహాలు, సూచనలు తీసుకుంటుందన్నారు. నూతన చట్టం ముసాయిదాపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ సంబంధిత అంశాలను తెలియజేసేందుకు ఇదొక మంచి అవకాశం అని, నూతన చట్టానికి అభిప్రాయాలు తెలియజేయాలని అన్నారు. హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ మాట్లాడుతూ 20 సెక్షన్లలో వివిధ అంశాలను నూతన రెవెన్యూ చట్టంలో పొందుపర్చారని పేర్కొన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు సంబంధించి హక్కులకు ముసాయిదా రూపకల్పన చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారులకు భద్రత కల్పించాలి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: మహిళలు, చిన్నారుల భద్రతకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. నెలవారీ నేర సమీక్షలో భాగంగా పోలీస్ అధికారులతో శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా జోన్లవారిగా పెండింగ్ కేసులు, కేసు ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణ కోసం ఉన్నతాధికారులుసైతం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ కిందిస్థాయి సిబ్బంది పనితీరు పర్యవేక్షించాలన్నారు. ప్రధానంగా మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, వారికి తప్పకుండా శిక్షలు పడేవిధంగా అధికారులు నైపుణ్యంతో దర్యాప్తు చేపట్టాలన్నారు. యువత తాత్కాలిక జల్సాల కోసం తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారని, తద్వారా నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ట్రై సిటి పరిధిలో ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతి వేగంగా నడపడం, మైనర్ డ్రైవింగ్ కట్టడి చేయాలని, ఇందుకోసం ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదును స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేపట్టి తగిన నివేదిక అందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సమావేశంలో సెంట్రల్, వెస్ట్‌జోన్ డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమా పాల్గొన్నారు.

నర్సంపేట డివిజన్ లో దొంతి సుడిగాలి పర్యటన

పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

అక్షర దర్బార్,నర్సంపేట : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు శుక్రవారం నర్సంపేట డివిజన్ లో ఎమ్మెల్యే దొంతి సుడిగాలి గ్రామంలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. నాబార్డు వారి సహకారంతో డీసీసీ బ్యాంకు వరంగల్ గారి అధ్వర్యంలో ఏ మండలంలోని ఖమ్మంలో ఇటుకల పల్లి గ్రామాలలో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల గోదాములను స్థానిక నాయకులు ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు అనంతరం నర్సంపేట పీఏసీఎస్ ప్రధాన కార్యాలయం నర్సంపేట లో నూతన షాపింగ్ కాంప్లెక్స్ భవనానికి భూమి పూజ చేశారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

టీ-ఫైబర్ డీపీఆర్ ఆమోదించండి

కేంద్ర మంత్రిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, ఢిల్లీ : టీ–ఫైబర్ డీపీఆర్ ఆమోదించాలంటూ కేంద్ర కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. టీ–ఫైబర్ ద్వారా గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించాలంటూ విజ్ఞప్తి చేశారు. టీ–ఫైబర్ ద్వారా తెలంగాణలోని 65వేల ప్రభుత్వ కార్యాలయాలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో 63లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30లక్షల ఇళ్లకు నెలకు కేవలం రూ. 300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ–ఎడ్యుకేషన్ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. టీ–ఫైబర్ అమలుకు గానూ జాతీయ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ (ఎన్ఎఫ్ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను తెలంగాణ ప్రభుత్వానికి అందించాలని సింధియాకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రితో సమావేశమైన సీఎం, డిప్యూటీసీఎం

త్వరలో తెలంగాణకు కొత్త పీసీసీ చీఫ్..

- పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై ఏకాభిప్రాయం !
- నేడో రేపో హైకమాండ్ నుంచి కీలక ప్రకటన !
- ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతల భేటీ
- హాజరైన సోనియా, రాహుల్, ఖర్గే..
- రాష్ట్రంనుంచి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి
- కేబినెట్ విస్తరణతోపాటు నామినేటెడ్ పోస్టుల అంశంపైనా చర్చ
- వరంగల్ సభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించిన ముఖ్యమంత్రి

అక్షరదర్బార్, ఢిల్లీ: తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త సారధి ఖరారు కానున్నారు. నేడో రేపో హైకమాండ్ నుంచి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి భేటీ అయ్యారు. ఈసమావేశంలో రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త సారధి ఎవరు అనే అంశంపై నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. ఏ క్షణమైనా కొత్త పీసీసీ అధ్యక్షుడిపై ప్రకటన వెలువడే చాన్స్ ఉందని ఢిల్లీవర్గాలు తెలిపాయి. కేబినెట్ విస్తరణతోపాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. అదేవిధంగా త్వరలోనే వరంగల్‌లో భారీ ఎత్తున నిర్వహించనున్న సభకు అగ్రనేత రాహుల్‌గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించినట్లు తెలిసింది.

రేసులో నలుగురు..

పీసీసీ చీఫ్‌గా నలుగురి పేర్లు తుది పరిశీలనతో ఉన్నట్లు తెలుస్తోంది. బీసీ సామాజిక వర్గం నుంచి మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎస్సీ నుంచి విప్ అడ్లూరి లక్ష్మణ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఎస్టీ వర్గం నుంచి ఎంపీ బలరాంనాయక్ పేర్లు ఉన్నట్లు సమాచారం. అయితే ఇందులో ఎవరిని నియమిస్తే పార్టీకి ఉపయోగం ఉంటుందనే కోణంలో పార్టీ అధిష్టానం ఆలోచన చేస్తోంది. పీసీసీ పదవి ఒక సామాజికవర్గానికి ఇస్తే, త్వరలో జరగనున్న కేబినెట్ విస్తరణలో ఆ వర్గానికి మంత్రి పదవి ఉండదని హైకమాండ్ స్పష్టం చేసినట్టు కూడా తెలిసింది. కాగా.. సీఎం దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించారని సమాచారం. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకే పీసీసీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది.

సాంకేతిక రంగంలో రాణించాలి

- బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్
- బాలాజీ స్కూల్లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలు

నర్సంపేట రూరల్,అక్షర దర్బార్: నూతన టెక్నాలజీతో శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలంటే విద్యార్థులు ఉన్నత విద్య ప్రమాణాలను పెంపొందించుకోవాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ సూచించారు. శుక్రవారం నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామ పరిధిలోని బాలాజీ టెక్నో స్కూల్ ఆవరణలో ఘనంగా అంతరిక్ష దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. నేటి విద్యార్థులు రేపటి భావి భవిష్యత్తు నిర్మాతలని తెలిపారు. ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచుకుంటూ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధించాలన్నారు సాంకేతిక రంగాల్లో ఇప్పటికే ప్రపంచ దేశాల్లో భారతదేశం ఎంతో ప్రగతిని సాధించిందని తెలిపారు. పాఠశాల దశ నుండే శాస్త్ర విజ్ఞానంలో ఆసక్తిని కనపరచాలని అదేవిధంగా దేశానికి, ప్రపంచానికి వన్నె తెచ్చే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులందరికీ చంద్రయాన్ –3ని ప్రయోగించిన తీరును, వాటి పని విధానాన్ని గురించి డిజిటల్ ద్వారా చూపించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ ,విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఎన్.సి.సి. 10వ బటాలియన్ సూచనలమేరకు ఎస్.ఎస్.సి.డి.ఆక్టివిటీలో భాగంగా ఎన్. సి. సి థర్డ్ ఆఫీసర్ ఎండి .రియాజుద్దీన్ గారి నేతృత్వంలో ఎన్.సి.సి.విద్యార్థులు అపూర్వమైన విన్యాసాలను ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేడుకలకు హాజరైన ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

చీటింగ్ ముఠా అరెస్ట్

ప్రముఖుల అనుచరులమంటూ వసూళ్లు
ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితోపాటు మరికొందరు ప్రముఖుల అనుచరులమంటూ చెప్పుకుంటూ మోసాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆరుగురు నిందితులను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు శుక్రవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఆరుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి ప్రముఖుల పేరు చెప్పుకుంటూ చీటింగ్ పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇప్పిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లు చేపిస్తామని వసూళ్లకు పాల్పడుతునట్లు పోలీసులు గుర్తించారు.

బిజేపి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతిని బిజెపి హనుమకొండ జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిరుపతి మాట్లాడుతూ బిజెపిలో అంచలంచెలుగా ఎదుగుతూ నేడు జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చిన బిజెపి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, పరకాల పట్టణ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి

అక్షర దర్బార్, నల్లబెల్లి: సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి డి మాండ్ చేశారు. శుక్రవారం నల్లబెల్లి మండల అ ధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్ ఆధ్వర్యంలో కొండా పూర్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, నల్లబెల్లి మండల అధ్యక్షులు మహేందర్, హెచ్ఎం కృష్ణమూర్తి, కిర్య, కుమారస్వామి, సదానందం, భిక్షపతి, యుగేందర్, బానోతు కృష్ణ, శ్రీనివాస రాజు, నాగరాజు, హరిచంద్ర, సాంబయ్య,లాక్యానాయక్ బాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న పీఆర్టీయూ నాయకులు

సామాజిక ఆసుపత్రిలో సామాన్యులకు అందని వైద్యం

రోగుల పట్ల సూపరింటెండెంట్ నిర్లక్ష్యం
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో పేదలకు సామాన్యులకు వైద్యం అందని ద్రాక్షల ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆరో పించారు. ఆసుపత్రిలో సామాన్య ప్రజలు పేదలు వెళితే చిన్న జ్వ రానికి కూడా మందుల కొరత ఉందని అంతేకాకుండా ప్రతి చి న్న జ్వరం వచ్చినా భూపాలపల్లి, వరంగల్ కు రిఫర్ చేస్తున్నార ని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్లు రోగులపట్ల దురుసుగా ప్రవ ర్తిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. రోగులపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు సిబ్బం దిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పలిమెలలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ పలిమెల మండలాల్లోని బూత్ స్థాయి అధికారులకు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటు హక్కులు ఎలాంటి లోపాలున్న ఫారం 8 ద్వారా, సరిచేయాలని చనిపోయిన వారి పేర్లను గుర్తించి ఓటర్ లిస్టులో ఫారం 7 ద్వారా,01 జనవరి2025 వరకు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేలా ఫారం 6ద్వార నింపాలని బిఎల్ఓ, ఏపీపీలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్, పలిమెల తాసిల్దార్ లు ప్రహ్లాద రాథోడ్, అనిల్, ఏ ఎల్ ఎం టి ట్రైనర్లు రాజేశ్వరరావు, రాజమౌళి బూత్ స్థాయి అధికారులు, సీనియర్ అసిస్టెంట్లు, మండల గిర్దావర్లు, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో శుక్రవారం చెక్కులు పంపిణీ చేశారు. డివిజన్లోని దుగ్గొండి నల్లబెల్లి చెన్నారావుపేట నెక్కొండ కానాపురం మండలంలోని పలువురి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు సుమారుగా 3 కోట్ల రూపాయల చెక్కులను అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్ల బారం కాకూడదని వివాహ సమయంలో ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించడం జరుగుతుందని దొంతితెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు. తదితరులు పాల్గొన్నారు


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

- ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్

అక్షర దర్బార్ సంగెం : రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎఫ్ నాయకులు శుక్రవారం సంగెం మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కాక ఆఫీసుల చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఒకపక్క బ్యాంకర్లు ఒకపక్క వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా రైతులకు ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రుణమాఫీ కాని రైతులను గుర్తించి వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు రైతు సంఘం మండల కన్వీనర్ గొనే రామచందర్, రౌతు శ్రీనివాస్,ఎనబోతుల సాంబయ్య, మండల ఐలయ్య, జక్కా అశోక్, యారా సంపతి, దత్తు దూడయ్య, వద్దకొండ పరశురాములు, సోమిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

అక్షర దర్బార్,నర్సంపేట : పేదల పెన్నిధి, దళిత బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వపురం గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీకి సమకాలీకుడు, తొలి విప్లవ ఫిష్ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ట్యాంక్ బండ్ పై వెంటనే ప్రతిష్టించాలని, నీరా ప్రాజెక్ట్ తాడి కార్పొరేషన్ కు అప్పగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.